
# కొంతమంది కుర్రవాళ్ళు...

యన్. కె. నాగేశ్వరరావు





ట్రిమ్‌గా తయారయ్యి, వీధిలోకి వెళ్లిపోతున్న కొడుకుతో అన్నాడు రామనాథం -

"నీకు ఎప్పుడు తీరిగ్గా ఉంటుందో చెప్పు. ఒక గంట నీతో మాట్లాడాలి."

రవి ఆశ్చర్యపోయాడు.

అతనో గ్రాడ్యుయేట్ నిరుద్యోగి. పనుంటే కదా... తీరిక కోసం వెదుక్కోవడానికి. క్షణం కూడా అతనికి ఖాళీ ఉండదు. ఎప్పుడూ స్నేహితులతో బాతాఖానీ కొట్టడానికో, షికార్లు తిరగడానికో, కొత్త సినిమాలు చూడ్డానికో... అంతా బిజీ.

ఇప్పుడు కూడా అలాంటి పని మీదే బయటకు కదులుతున్నాడు. ఎప్పుడూ తనతో కొద్దిసేపు సంభాషించాలని అడగని తండ్రి ఒక్కసారే అలా అడగడంతో ఏం సమాధానం చెప్పాలో తోచలేదు అతనికి.

తండ్రీ కొడుకు లిద్దరూ అలా ఎదురెదురుగా మౌనంగా నిల్చుండిపోవడం చూసింది సీతమ్మ.

"మీకు మరీ చాదస్తం. వాడితో ఏం మాట్లాడతారు? ఏదో పని మీద వెళ్తున్నట్టున్నాడు. రవీ! నువ్వెళ్లరా.. రాత్రి పొద్దుపోయే దాకా ఉండకు. కాస్త పెందలాడే వచ్చెయ్!" అందామె.

"అలాగే నమ్మా!...." అని, బ్రతుకు జీవుడా అనుకుంటూ బయటకు వెళ్లిపోయాడు రవి.

రామనాథం ఉస్సురంటూ నిట్టూర్చి కుర్చీలో కూలబడ్డారు.

ఆయనకు కాఫీ అందించి, "వాడితో ఇప్పుడు మీరు తీరిగ్గా మాట్లాడే దేమిటి? ఉద్యోగం గురించేనా... అది మీరు కంగారు పడినంత మాత్రాన దొరుకుతుందా. ఎవరి కాళ్లో పట్టుకొని వేయించాలి గానీ." దీర్ఘం తీసిందామె వంట గదిలోకి వెళ్లిపోతూ.

ఈసారి దీర్ఘంగా నిట్టూర్చాడాయన.

కొడుక్కి ఉద్యోగం కోసం తానెందరి కాళ్లు పట్టుకున్నాడో ఆమెకు తెలీంది కాదు. ఉద్యోగం దొరకాలంటే కాళ్లు, గడ్డం పట్టుకుంటే అవదని, కానులు కూడా ఉండాలని ఆమెకు తెలీదు.

ఆ సంగతి తనకు తెలిసినా అవి చేతిలో లేవు.

బ్రహ్మచారి ముదిరిపోయినా పెళ్లవుతుందేమో గానీ, నిరుద్యోగి ముదిరిపోతే ఉద్యోగం దొరకదు. దీపం ఉండగానే ఇల్లిలా చక్కబెట్టుకోవాలో... 'ఏజ్‌బార్' కాకుండా ఏదో ఒక ఉద్యోగం సంపాదించుకోవాలి.

ఈ ఏడాది గడిస్తే రవికి అవకాశమూ తప్పిపోయే ప్రమాదం ఉంది.

అనక, పెళ్లి కెదిగిన ఆడపిల్లలతో వాడూ శాశ్వతంగా ఈ ఇంటి మీదే ఆధారపడిపోతాడు.

పోనీ... ఎక్కడో ఇల్లో... తలో తాకట్టు పెట్టి, ఆ డబ్బుతో వాడికి ఉద్యోగం వేయిద్దామంటే, ఆడపిల్లల పెళ్ళిళ్లు ప్రశ్నార్థకాలయిపోతాయి.

ఇవన్నీ ఆలోచించే... ఈ మధ్యకాలంలో తనో నిర్ణయం తీసుకున్నాడు. అది చెప్పాలనే కొడుకుని కొంత సమయం తనకు కేటాయించమని అడిగేడు.

ఏదీ... వాడు చెప్పనూ లేదు.... తన ప్రయత్నం నెరవేరనూ లేదు.

ఈ కాలం కుర్రాళ్లకు జీవితపు విలువలు బొత్తిగా తెలీడంలేదు. ఎందుకు పుట్టామో... ఎందుకు బ్రతుకుతున్నామో... అర్థంకాదు.

రామనాథం ఇలా ఆలోచనల్లో ఉండగానే కారేజీ కట్టి అతని ముందుంచింది సీతమ్మ.

"మీవి రోజూ ఉండే ఆలోచనలే గానీ... మా తమ్ముడికో ఉత్తరం ముక్క రాయండి. వాడివల్ల నన్నా అవుతుందేమో..."

చిన్నగా నవ్వుకున్నాడాయన.

అక్క కొడుకని తక్కువ కట్నంకి తన కూతురికి ముడేసుకుంటాడేమో తప్ప, మేనల్లుడికి ఉద్యోగం సంపాదించిపెట్టడం అతని వల్ల కాని పని.

"సర్లే... చూద్దాం..." కారేజీ తీసుకొని డ్యూటీకి బయల్దేరాడాయన.

***　　***　　***

మరో రెండు రోజుల తర్వాత -

ఒంటరిగా దొరికిన కొడుకుతో అన్నాడు రామనాథం -

"సాయంత్రం నేను ఆఫీసు కాగానే కొళాయి చెర్వు దగ్గర ఉంటాను. నువ్వూ అక్కడ కొచ్చెయ్. నీతో కొద్దిసేపు నీ ఉద్యోగం గురించి మాట్లాడాలి."

తండ్రి ఇంక వదలడని తెలిసిపోయింది రవికి.

"నరే... సరిగ్గా ఐదు గంటలకు అక్కడ ఉంటాను." చెప్పాడు.

"నీతో స్నేహితులు ఎవ్వర్నీ తీసుకురాకు. ఒక్కడివే అక్కడ ఉండు."

"అలాగే..." తండ్రి తన ఉద్యోగం గురించి, అంత రహస్యంగా ఎవ్వరూ వినకుండా చెప్పే విషయ మేమిటో, మాట్లాడే సంగతు లేమిటో అతని కర్థంకాలేదు. 'సరే ఎటూ సాయంత్రం తెలేదాగా' అనుకొని, రవి బయటకు కదిలితే, రామనాథం ఆఫీసుకు వెళ్లిపోయాడు.

*** *** ***

ఆఫీసుకు, కొళాయి చెర్వుకు మధ్య ఉన్న రెండు కిలోమీటర్ల దూరాన్ని సైకిల్ మీద అంత వయస్సులోనూ పది నిముషాల్లో అధిగమించి ఆయాసంగా దిగాడు రామనాథం.

ఐదు గంటలకు నిమిషం ఎక్కువైనా కొడుకు ఎక్కడ అక్కడ ఉండకుండా వెళ్లిపోతాడో నన్న కంగారుతో వచ్చా డతను.

రవి ఉన్నాడు. వ ళ్లంతా చెమటతో తడిసిన రామనాథం కొళాయి చెర్వు దగ్గర సిమెంటు తూర మీద కూర్చొని, తనకు దగ్గర్లో కొడుకునీ కూర్చోమని చెప్పాడు.

రవి మౌనంగా కూర్చున్నాడు.

సరిగ్గా ఆరు గంటలకు శరత్ టాకీసు దగ్గర త నుండాలి.

స్నేహితు లందరూ ఆ టాకీసులో సినిమాకు ప్రోగ్రాం వేశారు. 'అప్పటిలోగా ఈయన తనని వదులుతా డా' అన్న బెంగ అతనిలో గూడుకట్టుంది.

రామనాథం చిన్నగా దగ్గి చెప్పడం మొదలుపెట్టారు.

తన జీవితంలో ఎగుడు - దిగుడుల్ని వివరిస్తున్నా డతను.

"ఇదిగో చూడు రవీ!

"జీవిత మంటే అంతులేని ఒక పోరాటం. నువ్వింకా జీవిత మొక ఆటగా భావిస్తున్నావు. గ్రాడ్యుయేట్‌ని అయ్యావు ఇహ నా కర్తవ్యం నిర్వర్తించడం జరిగిపోయింది కనుక, ఉద్యోగం ఇవ్వలేని ప్రభుత్వాన్ని నిందిస్తూ... అది దొరికే వరకూ నీ ప్రయత్నం లేకుండా కేర్‌లెస్‌గా బ్రతికేయడమే నీ డ్యూటీ అనుకుంటున్నావు.

"అసలు... నేను నీ వయసు కంటే తక్కువ వయసులోనే కుటుంబ భారాన్ని నెత్తిన వేసుకొని ఇద్దరి తమ్ముళ్లను చదివించి, ప్రయోజకుల్ని చేయడమే కాదు, ఇద్దరి చెల్లెళ్లకు పెళ్లిళ్లు చేసి అత్త వారింటికి పంపాను.

"ఇప్పుడు నువ్వూ, నీ చెల్లెళ్లు మిగిలారు. మిమ్మల్ని తీర్చిదిద్దడం తండ్రిగా నా బాధ్యత. అలాగే ఎదిగిన కొడుకుగా తండ్రికి సాయపడ్డం నీ బాధ్యత. ని న్నింతవరకూ నే నేదీ కోరలేదు. అస్సలు నే నిలా నీతో కూర్చొని నీకు బాధ్యతలు గురించి చెప్పాలని కూడా అనుకోలేదు. కానీ, తప్పలేదు.

"లోకంలో వరిస్థితులు మారిపోతున్నాయి. ఉద్యోగం చేస్తున్న వాళ్లకే ఈ రోజు ఎలా

## బీనా భాష్యం

**హిట్లర్** : అన్ని భాషలకు ఒకే అర్థము గల ఒకే మాటను ప్రసాదించిన జర్మన్ నాయకుడు.

**పన్ను** : నెయిల్ కటర్

**షా** : ఇరాన్ రాజు ఆటకట్టు. [రాజు తరవాత సెమికోలన్ ఉండవలెను]


**రాజు** : ధరను ఏలువాడు. కొన్నాళ్లకి ప్రపంచంలో నలుగురే రాజులు మిగిలెదరు. వారు డైమాను, ఇస్పేటు, కళావరు, ఆఠీను రాజులు.

**సా** : బీజాక్షరము. దీనిని వ్రాయు మనునంతనే "సారాయి" వచ్చును.

**మంత్రగబ్బ** : తేళ్లలో గొరిల్లా

**వార పత్రిక** : దిన పత్రిక పెట్టు పిల్ల. మాస పత్రిక మనమరాలు.

**మందుపార్టీ** : ఒకరి ఖర్చున పది మంది తాగుట. మందు పార్టీలలో కొన్ని ఇంటలెక్చువల్ సబ్జెక్ట్స్ మీద చర్చలు జరుగును. ఈ చర్చలు రెండు రకములు. మొదటి రకములో [1] రాజకీయము, వాఙ్మయము, నక్సలిజం, మతము, ఆడది చర్చలు జరుగును. రెండో రకములో స్త్రీ, వనిత, రమణి, ఆడది చర్చనీయాంశాలు.



**ధ్యానము** : మెడిటేషన్: మధుర స్మృతులు నెమరువేయుటకు గాని, శత్రు సంహారమునకు పథకమునకై గాని వినియోగించు కాలము.



**గురూ** : "మీరు" అని పిలిచేటంత కొత్తదనం గాని, "ఒరేయ్" అని పిలిచేటంత చనువు లేని స్నేహితుడు.



**మంగలి** : ఒకే టైములో ఒకరికి మాత్రమే క్షవరము గాని, గుండు గాని చేయువాడు. ఒకే టైములో పలువురికి క్షవరము చేయు వానిని మంత్రి అనియు, గుండు చేయు వానిని ముఖ్యమంత్రి అనియు అందురు.



**సినిమా** : సా మ్మొకడిదీ సో కొకడిదీ అన్న సూత్రముపై స్థాపించబడిన పరిశ్రమ.

**కాపీ** : విద్యార్థులు చేసిన శిక్షార్హులు. కవులూ, పండితులూ చేసిన వారికి శిక్ష లేదు.

**రాయి** : పాత రాతి యుగము నందలి ఆయుధము. అయిననూ నేటికినీ వాడుకలో నున్నది.

**బెంచీ** : స్కూలు పిల్లలూ, జడ్జీలూ ఎక్కుదురు.

**ముండ** : కామ్య పత్ని. కలక్టరు పెళ్లాని కన్నా కరణం ముండకి పవరెక్కువ.

**ఆర్కిటెక్టు** : నీ ఇంటికి ప్లాను గీసి తా నొక ఇల్లు కట్టుకొనెడి వాడు.

**నవరము** : జడ పదార్థము, ముడి పదార్థము కూడా.

**కథ** : పసి వయసులో పిల్లలకు దీని ద్వారా అబద్ధములు చెప్పుదురు.

**కుక్క** : కర్ఫ్యూ నందు కూడా స్వేచ్ఛగా తిరుగు జీవి.

**కర్ఫ్యూ** : రాకపోకలు అరికట్టుచూ జారీ చేయు ఆజ్ఞ. ఇది అమలులో ఉన్నప్పుడు అధికారులూ, కుక్కలూ స్వేచ్ఛగా తిరుగును.

(ఇంకావుంది)

○ బీనాదేవి

గడుస్తుందా అన్న బెంగ ఎక్కువైపోతూంది. నిరుద్యోగం యువతను నిర్వీర్యం చేస్తున్న ఈ రోజుల్లో మరో పుష్కరం నాటికైనా నీకు ఉద్యోగం దొరికే దారి కనిపించడంలేదు.

"అందుకే నేను చాలా రోజులు ఆలోచించి ఒక నిర్ణయం తీసుకున్నాను. ఈ నిర్ణయం అమలు చేయడానికి నీ సహకారం తండ్రిగా కాదు... సాటి మనిషిగా అర్థిస్తున్నాను. ఇ దంతా నీకు ఆశ్చర్యంగా తోచవచ్చు. నీ దృ ష్టంతా మరో విషయం మీద ఉండి ఉంటే, దయచేసి, ఆ దృష్టి నేను చెప్పే దాని మీద నిలిపి, ఇదంతా అర్థం చేసుకోవడానికి ప్రయత్నించు.

"ఈ వారంలో నేను నా ఉద్యోగానికి స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నాను. అలా చేయడం వల్ల నయాపైసా ఖర్చు లేకుండా, ఎవ్వరి కాళ్లూ పట్టుకోకుండా ను వ్వో ఉద్యోగస్థుడి వవుతా వు. నా కొచ్చే పెన్షనూ... నీ ఉద్యోగానికి గాను వచ్చే జీతమూ రెండూ కలిస్తే నీ చెల్లెళ్ల పెళ్లిళ్లు చేయడమే కాదు, మన కష్టాలూ కొంతలో కొంత తీరిపోతా యి.

"ఇదంతా కేవలం నిన్ను ఉద్యోగస్థుడ్ని చేయడం కోసమేకాదు - నీకు బరువు, బాధ్యతలు తెలియజెప్పడం కోసం కూడా. నేను ఏ క్షణంలో మరణించినా నా కెలాంటి బెంగా లేకుండా నా ఆత్మ ప్రశాంతంగా ఉండాలనే నా ప్రయత్నం..."

'ఇంతకన్నా నీకు చెప్పేదేమీ లేదు' అన్నట్టు చెప్పడం పూర్తి చేసి ఆగాడు రామనాథం.

"ను వ్వేదో ప్రోగ్రాంకి వెళ్లాలేమో! వెళ్లు..." కొడుకుతో అన్నా డాయన.

రవి బయటకు నడుస్తున్నాడు.

అలా వెళ్లిపోతున్న కొడుకులో రేపటి తన కుటుంబపు ఆశాదీపం కనిపిస్తుం దా తండ్రి కళ్లకి.

తను పండిన ఆకు. ఎప్పటికైనా రాలక తప్పదు. తన ఉద్యోగపు సర్వీసు కూడా మరో రెండేళ్లు మించిలేదు. కొడుక్కి వలెంటరీ రిటైర్‌మెంట్ తీసుకుంటానని చెప్పాడు గానీ...

బయట వాళ్లకు 'ప్రమాదవశాత్తూ' మరణించినట్టు కనిపించేలా 'ఆత్మహత్య' చేసుకోబోతున్నట్టు చెప్పలేదు. త నలా చేస్తే పెద్ద మొత్తంగా నష్టపరిహారం... కొడుక్కి ఉద్యోగం... భార్యకు పెన్షన్... ఇవన్నీ ఆఫీసు రూల్స్ ప్రకారం దక్కుతా యి.

ఒకే ప్రయత్నంలో తన ఆశలన్నీ తీరుతా యి.

తను లేకపోయినా తన కుటుంబం సుఖపడుతుంది.

కొడుకు కనుమరుగయ్యాక, ఇంటి కెళ్లడానికి ఉద్యుక్తు డయ్యా డతను.

*** *** ***

నడుస్తున్న రవి దృష్టి శరత్ టాకీసులో చూడాలనుకున్న ఇంగ్లీషు సినిమా మీద లేదు.

తండ్రి తన మీద మోపిన బరువు, బాధ్యతల మీదే ఉంది!

ఇంతకాలం పట్టించుకోని సమస్యలన్నీ ఒక్కసారే తనని పట్టుకొని భయపెడుతున్నట్టు అనిపిస్తుం దతనికి.

తన తండ్రి ఎంత తెలివిగా అతని బరువును తన నెత్తి మీద మోపుతున్నాడో కదా... రేపు ఇ దంతా తనే భరించాలి.

చెల్లెళ్ల పెళ్లిళ్లు... పురుళ్లు... పుణ్యాలు.. తల్లిదండ్రుల పోషణ...

జీవితం అంటే రంగుల సీతాకోక చిలుకగానే తెలుసు తనకి, కానీ భయంకరంగా అనిపించే అసహ్యమైన గొంగళి పురుగు కూడానా?...

నో... త నా జీవితంలో జీవించలేడు. వీళ్లందర్నీ బ్రతికించడం కోసం తండ్రి వదిలేసిన ఆ బోడి గుమాస్తా ఉద్యోగం చేస్తూ... సరదాలూ, సంతోషాలూ చంపేసుకొని జీవితాంతం బ్రతకలేడు.

రేపు - తనూ ఈలాంటి క్రమంలోనే తన కొడుక్కి ఈ బాధ్యతలు అప్పగించేసి చేతులు దులిపేసుకోవాలి.

ఇదంతా తను బ్రతికుంటే జరిగేది.

కానీ - చనిపోతే అసలు సమస్యే లేదు.

తండ్రి వారసత్వానికి వారధి కావలసిన రవి ఆలోచనలు అక్కడే ఆగిపోయాయి, అతని నడుస్తున్న కాళ్లు కూడా.

*** *** ***

రామనాథం పిడుగుపడ్డ చెట్టులా కూర్చొనున్నాడు.

ఆ కుటుంబపు బరువూ, బాధ్యతలు మోయాల్సిన కొడుకు శవంగా మారడం అతన్ని నిలవనీయడంలేదు.

శవ వాహనం కదలడానికి అక్కడ ఏర్పాట్లు జరుగుతున్నాయి.

పరమపద సోపానపటం లాంటి జీవిత గమనంలో నిచ్చెన కొడుక్కి అందించి, తను సెలవు తీసుకుందా మనుకుంటే, ఆ అందించిన నిచ్చెనకే పాము లుంటాయేమోనని భయపడి క్రిందికి దూకేసిన కొడుకు పలాయనవాదం ఆయనకు కొరుకుడు పడ్డంలేదు.

కొంతమంది యువకులు
ముందు యుగం దూతలు అయితే,
కొంతమంది కుర్రాళ్లు
పుట్టుకతో వృద్ధులు...
నిజమే!

ఇలాంటి కొడుకు తనకు ఉండినా, ఊడినా ఒకటే.

అసలు తన బాధ్యతలు చివరి కంటా నెరవేర్చకుండా, ఎవరి మీదో ఆశతో తాను మధ్యలో దింపుకోవా లనుకోవడమూ తప్పే.

కొడుకు చావు తన కళ్లు తెరిపించింది.

ఇప్పుడు రామనాథం కళ్లలో కన్నీళ్లు లేవు.

ఇప్పుడు అతని మనసులో రేపటి మీద బెంగలేదు.

'చెట్టంత కొడుకు అర్థాంతరంగా చనిపోతే ఏడ్వనన్నా ఏడ్వడేటండీ ఈ పెద్ద మనిషి' అని లోకులు గుసగుసలు పోతుంటే శవవాహనం ముందు కదులుతూ అతను నవ్వుకున్నాడు. ●

## భామా విజయం!



"మీ భార్యల మీద ప్రేమ కురిపించండి ఓటర్ల ముందు ఓ ఎన్టీఆర్‌లా, ఓ బిల్‌క్లింటన్‌లా" అని ఓ ఎలక్షన్ సలహాను ఇచ్చేస్తున్నారు బీజేపీ వారు ఓట్ల కలెక్షన్ కోసం. ఈ ఉచిత సలహాకు కారణం ఏమిటంటే దాని వెనుక ఓ కథుందన్నమాట!

ఉత్తర ప్రదేశంబను రాష్ట్రంబున, ఆగ్రా పట్టణ మందు 'హరిద్వార్ దూబే' అనే ఓ బీజేపీ నాయకు డుండే వాడు. సదరు దూబేగారి భార్యామణి కమలకూ, శ్రీవారికీ ఎడమోహం పెడమొగమై శ్రీవారు రెండోసారి పెళ్లి పీట లెక్కడానికి సిద్ధంగా ఉన్నారు. ఆయన పార్టీ టికెట్ తనకేనని దిలాసాగా, "కళ్లలో పెళ్లి పందిరి కనబడసాగే" అని కులాసా పాటలు పాడుకుంటూండగానే ఆటంబాంబు లాంటి వార్త వచ్చి అయ్యవారు కుదేలయి పోయాడు. 'ప్రాణంబుల్ తావుల్ దప్పె, మూర్ఛ వచ్చె' అన్నట్లు కిందుమీదు లయ్యాడు.

తన భర్త తనకు అన్యాయం చేసి నియమం తప్పి మరో అమ్మాయితో నిర్వాకం వెలగబెడుతున్నాడని కన్నీళ్లు కాలువలు గట్టేలా మొరపెట్టుకుందట కమల.

ఆ కలకంఠి కన్నీటికి కరిగి నీరైన వారై బీజేపీ అధిష్ఠాన వర్గం వారు వెంటనే ఆవిడకు ఆగ్రా నియోజకవర్గానికి బీజేపీ అభ్యర్థిగా టికెటిచ్చారు.

ఆ విధంగా మోసం చేసిన భర్త మీద కక్షసాధించింది కమల.

ఈ మాట కార్యకర్తల, అభ్యర్థుల ప్రవర్తనా నియమావళిలో ఏక పత్నీవ్రతం, భార్యను ప్రేమించుట అన్న విషయాలను ముఖ్యాంశాలుగా చేస్తోందట బీజేపీ.

బ్రేవో కమాలా!

దీన్ని కమలావిజయం అందామా?